# దివ్యసంస్మృతి

తెలుగుజ్యోతికి వెలుగులద్దిన మనోనిగర్వి
తెలుగు ప్రగతికి పరితపించిన మహాతపస్వి
తెలుగుజాతికే అంకితమైన మహిత మనస్వి
ఆదర్శమూర్తై అవతరించిన మరోయశశ్వి
ఆ... ఆ..
మమత పంచిన మంచిమనసుకిదె అంజలీ
మమత పంచిన మంచిమనసుకిదె కుసుమాంజలీ
మమత పంచిన మంచిమనసుకిదె గీతాంజలీ

అస్తమించిన అమరవరునికీ అంజలీ
అస్తమించిన అమరవరునికీ హృదయాంజలీ
అస్తమించిన అమరవరునికీ నృత్యాంజలీ
అస్తమించిన అమరవరునికీ శ్రద్ధాంజలీ

- శ్రీకాంత్ అప్పలరాజు